

నేటి దినపత్రిక

# సూర్య

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

www.suryaa.com


27 జులై 2025 పేజీలు : 08 ఆదివారం


## నువ్వురుపాడు ఉపాధి హామీలో..



# గోల్‌మాల్.. గందరగోళం

ఫోటో ఒకరిది.. పేరు మరొకరిది !



ఆన్‌లైన్‌లో ఫోటోలు కొందరివి కాగా.. పేర్లు ఇతరులవిగా నమోదు చేసిన దృశ్యాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు మండలం నువ్వురుపాడులో జాతీయగ్రామీణ ఉపాధిహామీపథకం ద్వారా జరిగే పనులపై అనాదిగా అనేక ప్రజారోపణలుండగా ఇటీవల **'మేజర్‌న్యూస్'** పరిశీలించగా కూలీల హాజరునమోదులో గోల్‌మాల్ గందరగోళంగా కన్పించింది. అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతిరోజూ పనులు చేయించడం, హాజరైన వారి మస్టర్‌లు ఆన్‌లైన్‌లో ఫోటోలతో సహా నమోదు చేయాల్సి ఉంది. అయితే ఆన్‌లైన్‌లో పరిశీలించాలని, పేర్లు ఒకరివి, ఫోటోలు మరొకరివిగా ఉన్నాయని గ్రామస్థులు కొందరు తెలిపారు. దాంతో 10రోజుల క్రితం వరుసగా ఐదారురోజులు మేజర్‌న్యూస్ పరిశీలిం చగా నమోదైన పేర్లు, ఫోటోలు తేడాగా ఉన్నాయి. వాస్తవంగా హాజరైన వారుకాకుండా పనులకు వెళ్ళని వారి ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో పంపారు. ఈవిధంగా సంబంధిత క్షేత్రసహాయకుడు గోల్‌మాల్ చేస్తున్నాడని, స్వప్రయోజనానికే ఇలా చేస్తున్నాడని పలువురు ఆరోపించ సాగారు. ఈవిధంగా ఫోటోలు కొందరివి, పేర్లు ఇతరులవి నమోదు చేయడం సరైందేనా.. అని సంబం ధిత సిబ్బందినడిగితే నిబంధనలకు విరుద్ధమేనని పేర్కొన్నారు. జూలై 8న పరిశీలిస్తే మల్లేశ్వరి, జయమ్మ, కొండమ్మ, ప్రభావతిల పేర్లు నమోదు చేయగా వాస్తవంగా ఆ ఫోటోల్లోని వారు దేవరపాటి రమణయ్య, దేవరపాటి బుజ్జమ్మ, బట్టా హరీష్‌లని తెలిసింది. జూలై 2న పరిశీలిస్తే పేర్లు వెంకటశేషమ్మ, మల్లీశ్వరి, జయ్యమ్మ, కొండమ్మ, ప్రభావతిలవిగా ఉండగా ఫోటోలో కన్నెమరకల నాగమ్మ, దేవరపాటి పెంచలమ్మ, దేవరపాటి రేవతి, దేవరపాటి రాజేశ్వరిలవిగా ఉండగా అసలు రాజేశ్వరి ఈ పనులకే వెళ్ళదని తెలిసింది. జూలై 4న పరిశీలిస్తే పేర్లు వెంకటశేషమ్మ, మల్లీశ్వరి, జయమ్మ, కొండమ్మ, ప్రభావతిలు కాగా ఫోటోలో దొడ్ల వెంకట నరసయ్య, పుట్టం శ్రీనయ్య, పుట్టం సుభాషిణి, పుట్టం గీతలవిగా ఉన్నాయి. జూలై 11న పరిశీలిస్తే మల్లీశ్వరి, జయమ్మ, కొండమ్మ, ప్రభావతిలుగా నమోదు చేయగా.. ఫోటోలు దేవరపాటి శ్రీదేవి, దేవరపాటి రాధమ్మ, దేవరపాటి నరసమ్మలవిగా ఉన్నాయి. ఫోటోలు ఒకకాలనీకి చెందినవని, పేర్లు మరో కాలనీకి చెందినవని కూడా పరిశీలనలో తెలిసింది. ఈ విధంగా అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆన్‌లైన్ ఫోటోలను జిల్లా డ్వామా పిడికి పంపి ఈ అవకతవకలను, మోసాలను గురించి **'మేజర్‌న్యూస్'** వివరించగా ఏపిడిని విచారణకు పంపి నాలుగు రోజుల్లో వాస్తవాలు తేలుస్తామని పేర్కొన్నారు. నాలుగురోజుల అనంతరం మళ్ళీ అడిగితే విచారణకు ఆదేశించామన్నారు.

-మిగతా 2లో

## పది మందికి చూపును ప్రసాదించిన నారా లోకేష్ ఆరోగ్య రక్ష





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష పథకం సత్ఫలితాలు ఇస్తోంది. రూరల్ పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామానికి సంబంధించిన సుమారు 10 మందికి కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతుంటే వారికి మేజర్ ఆపరేషన్లను చెన్నైలోని శంకర్ నేత్రాలయంలో దగ్గరుండి ఉచితంగా చేయించారు. వారు పూర్తిస్థాయిలో కోలుకోవడంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డికి తమ ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మందికి నారా లోకేష్ ఆరోగ్య రక్ష ద్వారా ఉచితంగా వైద్య సేవలందిస్తున్న కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్‌రెడ్డికి కోటంరెడ్డి సోదరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాముల ప్రదీప్, చెన్నారెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.


## నెల్లూరులో లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**



దక్షిణ భారతదేశంలో ఫ్యామిలీ కలెక్షన్స్‌లో తిరుగులేని ఆదరణ పొందిన లక్కీ షాపింగ్ మాల్ 13వ స్టోర్‌ను నెల్లూరు కనక మహల్ సెంటర్ వద్ద శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ప్రముఖ సినీనటి, జబర్దస్త్ ఫేమ్ అనసూయ భరద్వాజ్, వైరల్ బాలనటుడు రేవంత్ (సంక్రాంతి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు)తో కలిసి రిబ్బన్ కట్ చేసి లక్కీ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ.. వైవిధ్యమైన పలు కలెక్షన్లను తీసుకొచ్చిన లక్కీ షాపింగ్ మాల్‌కు అభినందనలు తెలియజేశారు. నెల్లూరు ప్రజలు ఒకసారి ఈ షోరూమ్‌ను సందర్శించి ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం

-మిగతా 3లో








# వీఎస్‌యూలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

### అమరవీరుల త్యాగానికి ఘన నివాళి - దేశభక్తి అభివృద్ధికి ఉపన్యాసకుల పిలుపు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణం లోని సర్ సి.వి. రామన్ సెమినార్ హాలులో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం సింహపురి వైద్యసేవా సమితి నెల్లూరు అనుబంధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత అతిథిగా హాజరై మాట్లాడుతూ.. 'దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలను అర్పించిన కార్గిల్ యుద్ధవీరుల త్యాగం అనిర్వచనీయమైందన్నారు. విద్యార్థులు ఆదేశభక్తిని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని, దేశసేవా భావం, నైతికత మనలో ఉండాలని, మా కుటుంబంలో దేశ సైన్యంలో సేవ చేస్తున్నవారు చాలా మంది ఉన్నారని, అలాంటి కుటుంబంలో పుట్టినందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఇప్పటి తరం యువత కార్గిల్ అమర వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, సేవా దృక్పథంతో సమాజంలో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, విద్యను దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ట్రైబల్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.వి. సుబ్బారావు మాట్లాడుతూ.. కార్గిల్ వీరులు ఆదర్శప్రాయులు, దేశభక్తి కేవలం యుద్ధ రంగానికి పరిమితం కాదు, అది ప్రతి పౌరుడి జీవితంలో సేవారూపంలో వ్యక్తమవుతుందన్నారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. కార్గిల్ విజయ్ దివస్ అనేది త్యాగానికి, ధైర్యానికి, దేశభక్తికి ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు పాఠ్యబోధనలోనే కాకుండా, సమాజంలో మార్పు తీసుకొచ్చే పౌరులుగా ఎదగాలని, దేశాన్ని ప్రేమించడం అనేది కార్యాలలో వ్యక్తం కావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో 2 నిమిషాల మౌనం పాటించగా, అనంతరం ఎన్.వి. సుబ్బారావును విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, ప్రిన్సిపాల్ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ ప్రభాకర్, పిఆర్ఓ డాక్టర్ కోట నీలమనికంఠ, ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ శ్యాం సుందర్ భగవాన్, డాక్టర్ యం.ఓబులపతి, విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టును త్వరితగతన అందుబాటులోకి తేవాలి



కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంటైనర్ ఫుడ్ కోర్టులను టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఆలోచనలతో రూపొందుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పైలెట్ ప్రాజెక్టును అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్మోహన్ రావు, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, ఇంజనీరింగ్ విభాగం డీఈ రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ములుముడి గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం






**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుముడి గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, ఉప సర్పంచ్ మన్సూర్, జడ్పీ కో- ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, మండల కో- క్లస్టర్ మెంబర్ మీరా మోహిద్దీన్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి మండల యువత అధ్యక్షుడు అరీఫ్, నెల్లూరు రూరల్ టిడిపి మండల ఎస్.సి. సెల్ అధ్యక్షుడు సోడెం భాస్కర్ , నీటి సంఘం అధ్యక్షుడు అట్ల నరసయ్య, టిడిపి నాయకులు పులి రాంగోపాల్, పవన్, సీనయ్య, మురళి రెడ్డి, శ్రీనివాసులు, మీర్జా, సిపిఎం నాయకులు అట్ల అంజయ్య, కళాభారతి మస్తాన్, మండల సర్వేయర్ రామ్ కుమార్, వీఆర్వో డివి.కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న నివాసంలో మాజీ ఎంపీ ఆదాల

### ప్రసన్నకు సంఘీభావం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించారు. ఈ మేరకు నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలోని ఆయన నివాసంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ ఆదాల మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిని దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిని పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ రెడ్డి రంగారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, నాగా శ్రీనివాసులు రెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ మొయిద్దీన్, కొండేటి నరసింహారావు, ఆగాల శ్రీనివాసులురెడ్డి, షేక్ అల్లాబక్షు బెల్లంకొండ వెంకయ్య, శీనయ్య, నాని, తదితరులు ఉన్నారు.

# గ్రామాల రూపు రేఖలు మార్చండి

### జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మీ గ్రామాల రూపు రేఖలు మార్చాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్షులకు సూచించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ మినీ మీటింగ్ హాలులో మహిళా జడ్పీటీసీ సభ్యులు, మహిళా మండల పరిషత్ అధ్యక్షులకు (ఆర్‌జిఎస్ఏ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ 2025-2026) 3వ రోజు శనివారం ముగింపు కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. మహిళా జడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్షులు ఈ శిక్షణా వేదికను చక్కగా వినియోగించుకున్నారని అశిస్తున్నానన్నారు. శిక్షణలో హాజరు కావలసిన సమావేశాలు, ఏయే వేదికలలో ఏయే విషయాలు చర్చించాలని, అధికారుల వద్ద నుండి ఏలాంటి సమాధానాలు పొందాలి.. తదితర విషయాలపై మీరు పొందిన అవగాహనను మీ మీ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళల ఆర్థికాభివృద్ధికి మీవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### నువ్వురుపాడు ఉపాధి హామీలో

# గోల్‌మాల్ గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

ఇక స్థానిక ఏపిడి దృష్టికి తీసుకెళ్ళగా విచారిస్తున్నామన్నారు. చర్యలు తీసుకుంటున్నారా.. అని అడిగితే విచారణనానంతరం పరిశీలిస్తామన్నారు. స్థానిక ఏపివో దృష్టికి తీసుకెళితే.. అలా జరిగే సమస్యే ఉండదని దాట వేశారు. వారం రోజులు పరిశీలిస్తేనే ఈవిధంగా ఉంటే.. పూర్తిగా పరిశీలిస్తే ఎన్ని అక్రమాలుంటాయో..! ప్రభుత్వం నిబంధనలు రూపొందించి ఎలాంటి అక్రమాలు, తప్పిదాలు, మోసాలు లేకుండా చూడాలని భావిస్తుండగా ఎవరో ఒకరు ఫోటోలు తీసి ఆ క్షేత్ర సహాయకుడికి పంపడం, ఆయన తమ కిష్టమైన పేర్లు ఆ ఫోటోల కింద నమోదు చేయడం జరుగుతోంది. పర్యవేక్షించాల్సిన వారి కళ్లుగప్పి ఈవిధంగా సాగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ అంశాలను సమగ్రంగా విచారించి ఆ తప్పిదాలపై తగు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.



# పొ(ప)గాకు



**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వైసీపీ పార్టీ, బోర్డు అధికారులు పొగాకు రైతులకు తలపిడికెడు పాపాన్ని పంచారని.. అది కాస్త శాపంగా మారిందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. రైతులను ఆదుకుంటామని కూటమి ప్రభుత్వం, గిట్టుబాటు ధర లభించే వరకు ఉద్యమం చేపడుతామని ప్రతిపక్షం మాటలకే తప్ప, రైతులను ఆదుకున్న పాపాన పోలేదు. ఫలితంగా ఈ ఏడాది పొగాకు రైతులు నట్టేట మునిగారని చెప్పవచ్చు. సాగు చేసి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోక తప్పడం లేదు. దీంతోపాటుగా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో వేలం కేంద్రానికి వెళ్లిన పొగాకు వెను తిరుగుతుండడం విశేషం. *వివరాల్లోకి వెళితే..***

- **గిట్టుబాటు కానీ ధరలు**
- **రికార్డ్ స్థాయిలో వెను తిరుగుతున్న బేళ్లు**
- **నష్టాల్లో రైతులు**
- **పట్టించుకోని ప్రభుత్వం, బోర్డు అధికారులు**

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోని పొగాకు రైతాంగం ప్రస్తుత ఏడాది నష్టాల ఊబిలో చిక్కుకున్నారు. ఫలితంగా పండించిన పొగాకును అమ్ముకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఆరుగాలం అష్టకష్టాలు పడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు. ప్రారంభంలో పలికిన గరిష్ట ధర పెరగకపోవడమే కాక అతి కొద్ది మేర పొగాకు మాత్రమే ఆ ధర నమోదవుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన డీసీ పల్లి, కలిగిరి ప్రాంతాల్లో ఈ వర్జీనియా పొగాకును ఏళ్ల తరబడి నుండి సాగుచేసి జీవనం గడుపుతున్న తరుణంలో రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం పట్ల వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఎన్నడూ లేని విధంగా పొగాకుకు ధరలు లభించకపోవడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలం



కేంద్రానికి తీసుకెళ్లిన పొగాకు అమ్ముడుపోక తిరిగి ఇళ్లకు చేరుతుండడంతో రైతు ఆవేదనకు అంతులేకుండా పోతుంది. ఎటువంటి జల వనరులు లేని తరుణంలో కిలోమీటర్ల నుండి పైపుల ద్వారా సాగు నీరు అందించి పంటను సాగు చేసి వేలం కేంద్రానికి తీసుకెళ్తే వ్యాపారస్తులు కుమ్మక్కై కొనుగోలు చేయకపోవడంతో రైతు ఆవేదన అంతా ఇంతా కాదు. ప్రస్తుత ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు పంటను సాగు చేసేందుకు రెట్టింపు పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేశారు. పంటను సాగు చేస్తున్న రైతులు కూలీల దగ్గర్నుంచి క్యూరింగ్ చేసే ముఠా ఖర్చుల వరకు లక్షల్లో పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో వాతావరణం అనుకూలించక పొగాకు నాణ్యత కూడా కొంతమేర తగ్గిందనే చెప్పవచ్చు. అయితే రైతులు మరో గత్యంతరం లేక వచ్చినటువంటి వేలం కేంద్రానికి తీసుకెళ్తున్న తరుణంలో వ్యాపారస్తులు ఆ పొగాకు వైపు మొగ్గు చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. దీంతో ప్రస్తుత ఏడాది ఒక్కొక్క పొగాకు బ్యారన్‌కు మూడు నుంచి నాలుగు రూ.లక్షలు నష్టం వాటిల్లేలా కనిపిస్తోందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో వెనుతిరుగుతున్న పొగాకును ఏ విధంగా అమ్ముకోవాలో అర్థం కాక రైతులు తన మునకలవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బోర్డు అధికారులు స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పొగాకు రైతాంగం కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు.. చెవిలో పువ్వులతో వినూత్న నిరసన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్య పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇవ్వరాదని చెవిలో పువ్వులతో వినూత్న నిరసన చేపట్టారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో బొల్లినేని సెంటర్ నుండి కొండాయపాలెం గేట్ సెంటర్ వరకు చెవులో పూలు పెట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, రూరల్ సిఐటియు నాయకులు శివాజీ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు గత 12 రోజుల నుండి మున్సిపల్ కార్మికుల పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించరాదని ఆందోళన చేస్తుఆన్న.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికులు వారి జీతాలు పెంచాలని కోరడం లేదని, ప్రస్తుతం ఉన్న పద్ధతినే కొనసాగించి, కార్పొరేషన్ ద్వారానే జీతాలు చెల్లించాలని, ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించరాదని మాత్రమే కోరుతున్నారు. దీనివలన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇవ్వడం వలన దళితులు గిరిజనులుగా ఉన్న మున్సిపల్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చే టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ అధ్యక్షుడు కొండా ప్రసాద్, సుధాకర్, మాల కొండయ్య, కోటేశ్వరరావు, భాగ్యమ్మ, కొండమ్మ, సుజాతమ్మ, సునీల్, దేశమూర్తి, మనోజ్, లోకేష్, భారతి, వజ్రమ్మ, చెన్నయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం



*(మొదటి పేజీ తరువాయి)*

వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. వస్త్రాభిమానుల కు అతి తక్కువ ధరలలో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ నగర నడిబొడ్డున ప్రారంభమైన లక్కీ షాపింగ్ మాల్‌ను నెల్లూరు ప్రజలు ఆదరించాలని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చా రు. రెడీమేడ్ మెన్స్‌వేర్, కిడ్స్ వేర్, లేడీస్ సారీస్, వివిధ రకాల నూతన వెరైటీలు లక్కీ షాపింగ్ మాల్‌లో లభ్యమవుతున్నాయన్నారు. సింహపురి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలకే అందిస్తూ నూతన వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. షాపింగ్ మాల్ నిర్వాహకులు పదిమందికి ఉపాధి కల్పించే ఇటువంటి షాపింగ్ మాల్స్ లు మరిన్ని ఏర్పాటు చేయాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. అదేవిధంగా మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. నెల్లూరులో 13వ స్టోర్‌ను మీ అందరి శుభాశీస్సులతో ప్రారంభించామని, నమ్మకమైన నాణ్యతతో పాటు మీ బడ్జెట్ ధరల్లో ఉత్తమ సేవలను, వస్త్రాలనూ అందించడంలో ఇదొక మైలురాయన్నారు. జి౦4 ఫ్లోర్లలో ముస్తాబైన ఈ లక్కీ షాపింగ్ మాల్, నెల్లూరు ప్రజల ఫ్యాషన్, జీవనశైలిని మార్చబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంపూర్ణ కుటుంబ కొనుగోలు అనుభవాన్ని అందిస్తుంది లక్కీ షాపింగ్ మాల్ ఎత్నిక్ వేర్ నుంచి ఆధునిక వెస్ట్రన్ స్టైల్స్ వరకు, మీకు అందుబాటులో ఉండే ధరలలో అదిరిపోయే ఆఫర్లతో మీకు ఆహ్వానం పలుకుతోందన్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బాల నటుడు బుల్లి రాజు సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

## సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు సిద్ధమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మర్రిపాడు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. ప్రజలపై భారం మోపేందు కు గత వైసీపీ ప్రభుత్వం సెకి ఒప్పందంలో రూ. 1,750కోట్ల లంచంతో 25ఏళ్ళు కొనసాగిం చేందుకు ఆనాడు ఒప్పందం కుదుర్చుకుంద న్నారు. అది అమెరికాలో కోర్టులో వేస్తే బయ టికి వచ్చిందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు అప్పటి వైసీపీ ప్రభుత్వం సిద్ధం కాగాప్రజా ఉద్యమాలతో వెనక్కి తగ్గింద న్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలో కొంత మేర జరిగింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమ యంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు పెంచమని కుదుర్చుకున్న ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు. నేడు సర్చార్జీలు, సర్దు బాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం వేసేందుకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఆదానితో ఆనాడు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పెట్టేందు కు ప్రయత్నం చేస్తున్నారన్నా రన్నారు. పగలు ఒక రేటైతే రాత్రి ఒక రేటు ఉంటుంది. వెయ్యి వచ్చే కరెంట్ చార్జీ 5వేలు వస్తుందన్నారు. ఇప్పు డు కరెంటు వాడుకొని నెలకోసారిబిల్లులు చెల్లిం చేవారము. రాబోవు రోజుల్లో సెల్ ఫోన్‌కు రీఛార్జ్ చేసినట్లు అర్థ రాత్రి కరెంటు పోయినా రీఛార్జ్ చేసుకోవాలి. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజల పై రూ. 15400కోట్లు భారం పడింది. వెంటనే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ.. 20ఏళ్ళ నుండి మండల ప్రజలు సోమశిల హై లెవెల్ కెనాల్ కోసం ప్రభుత్వం అనేక వాగ్దాణాలు చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కొంత నిధులు మంజూరు చేయగా, గత రెండు ప్రభు త్వాలు రూపాయి కేంటాయించలేదన్నా రు. క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధ్యం తర బడ్జెట్‌లో నిధులు కేటాంచలేదు. ప్రజలు అడిగినప్పుడు త్వరలో పూర్తి చేస్తామంటున్నారు. హై లెవెల్ కెనాల్ పూర్తయితే రెండు నియోజక వర్గాల్లోని 6మండలాల్లో 90వేల ఎకరాలకు సాగు నీరు, 2.50లక్షల మందికి త్రాగునీరు అందించవచ్చన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కెనాల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులు ఆట పాటలతో విద్యాభోధన చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటపాటలతో విద్యా బోధన చేయా లని మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శనివారం ఆయన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి ఎన్.బి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రార్థన సమయానికి పాఠశాల కు చేరుకొని ప్రార్థనలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ పాఠశాలలోని విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి బాధ్యతతో ప్రేమానురాగా లతో విద్యాబోధన చేయాలని సూచించారు. సకాలంలో సిలబస్ పూర్తి చేస్తూ వర్క్ బుక్స్, నోట్ బుక్స్, హెూంవర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తూ ప్రతి తరగతి విద్యార్థులకు వారి వారి తల్లిదండ్రులతో వాట్సప్ గ్రూపులు తయారుచేసి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు అంకెలు గుర్తుపట్టే బోధనోపకరణాలను వినియోగిస్తున్న ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా, సహెూపాధ్యాయిని నసీం అక్తర్‌ను అభినందించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు ప్రతి విద్యార్థికి ఇవ్వాలని ఎవరికైనా లేనియెడల ఆఫీసుకు వచ్చి తీసుకుని వెళ్లాలని సూచించారు.

కార్మికుల భద్రతపై చిరాన్ కంపెనీ..

# యాజమాన్యం మీనమీసాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చంద్రపడియలో చిరాన్ కెమికల్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు వారి భద్రత దృష్ట్యా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలు నుండి పీఎఫ్, ఈఎస్ఐ, నగదును తమ ఖాతాలో జమ చేయకుండా వారు ఇష్టనుసరంగా వ్యవహరిస్తున్నారని, ఫ్యాక్టరీ ముందు ధర్నాకు దిగారు. 200 మంది కార్మికులు కు 6మంది కాంట్రాక్టర్లు వారిపై పెత్తనం చేస్తూ, విధులకు హాజరుకాకుంటే జీతాలు కూడా ఇవ్వమని, కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వెంకట్ నారాయణ ఇంగ్రిడియంట్స్ ఫ్యాక్టరీని చిరాన్ యాజమాన్యం పగ్గాలు చేపట్టిన నుండి మాకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి.. ఇప్పుడు మాట దాటవేయడం ఎంతవరకు సబబు అని, మా బాధలు ఎవరు పట్టించుకుంటారు అంటూ ఆవేదన చెందారు. ఇప్పటికైనా కార్మికులకు భద్రత, పిఎఫ్, ప్రమాద బీమా, సౌకర్యాలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్మాగార కార్మికులు ఉన్నారు.

# ఎన్ఎంయూఏ ఉద్యోగుల నిరసన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఎన్ఎంయ ఏ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నినాదాలతో కూడిన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ లు మాట్లాడుతూ గవర్నర్ పేట-1. విజయవాడ పాత బస్టాండ్ స్థలాలు ప్రైవేటు సంస్థకు అప్పగించేందుకు ప్రభసత్వం చేపడుతున్న చర్యలను వెంటనే విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని విరమించుకోకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు శంకర్, నాగరాజు, కాశీవిశ్వనాథ్. సురేష్, సిద్ధయ్య, ఆర్ఎన్రెడ్డి, రమణయ్య, సుజాత, వెంగమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య సంరక్షణ, విద్య, ఈసీసీఈ డే కార్యక్రమం



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం వెస్ట్ నందు బాల్య సంరక్షణ, విద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆటలు, పాటలు, కథలు విద్యా సంబంధితమైన కార్యకలాపాలు నిర్వహించారు. అనంతరం సీడీపీఓ మీడియాతో మాట్లాడుతూ.. ఈసీసీఈ డే అనేది పిల్లల భవిష్య త్తుకు పునాది వేసే ఒక ముఖ్యమైన కార్యక్రమం.. ఇది పిల్లల సమగ్ర అభివృద్ధికి, వారి విద్యకు, సంరక్షణకు తోడ్పడుతుందని, అలాగే తల్లిదండ్రులకు తమ పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి : డీఎస్ఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిఎస్ఓ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం వింజమూరులోని సివిల్ సప్లై గో డౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి పిడి ఎస్ బియ్యం నిల్వలను పరిశీలించారు సివిల్ సప్లై డీఎస్ఓ రాకతో దుత్తలూరు నల్లగొండ్ల గ్రామంలో గతంలో 6ఏ కేసులు నమోదు చేసి ఉన్నందున ఆ ప్రాంత లబ్ధిదారుల కొరకు రేషన్ సరుకులు పంపిణీకి పొదుపు మహిళలకు రేషన్ షాపుల నిర్వహణ అప్పజెప్పారు. ఈ సందర్భంగా వారు తమ కేటాయించిన బియ్యం సక్రమంగా రావడం లేదని అధికారులు దృష్టికి తీసుకొని వచ్చారు నల్లగొండ్ల రేషన్ షాపుకు 120 బస్తాలు రావాల్సి ఉండగా కేవలం 55 బస్తాలు మాత్రమే రావడంతో పంపిణీ చేయడం ఇబ్బందిగా మారిందన్నారు. దాంతో అధికారులు రికార్డులను తనిఖీ చేసి తరిచేస్తానని తెలిపారు. అనంతరం వింజమూరు లోని షాప్ నంబరు ఐదున 60 ఏళ్లకు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే అందజేస్తున్న బియ్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం అర్జున్ కావలి డిఎస్ఓ అంకయ్య రవి సివిల్ సప్లై డిటి శ్రీనివాసులు మండల డీలర్ల సంఘ అధ్యక్షులు అల్లాబక్షు ఇతర డీలర్లు రాజారెడ్డి కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే కార్యక్రమాలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం బీసీ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ కార్యక్రమం జరిగింది. ప్రతి నెల 4వ శనివారం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో బాల్యా రంభ పిల్లల సంరక్షణ విద్యా దినోత్సవం (ఈసీసీఈ) జరుగుతుంది. ఈనాటి ఈసీసీఈ డే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము ఆ నెలలో పిల్లలు నేర్చుకున్న విద్యతోపాటు వారు తయారు చేసిన ప్రీస్కూల్ మెటీరియల్ కూడా ప్రదర్శించి తమ పిల్లలు నెల మొత్తంలో నేర్చుకున్న పాఠ్యాంశాల గురించి తల్లిదండ్రులకు తెలియజేసి అంగన్వాడి విద్య ప్రాముఖ్యతను గురించి తెలియజెప్పడం. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజుల, అంగన్వాడి టీచర్ చాముండేశ్వరి, హెల్పర్ షాహీన, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# జవాన్‌కు భూమి కేటాయించినందుకు కలెక్టర్‌కి ధన్యవాదాలు

**జవాన్ పాపయ్యను సత్కరించి ఆశీర్వాదం పొందిన బీజేపీ నేత రమేష్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన గంగపట్నం పాపయ్య 25 ఏళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో సరిహద్దులో విధులు నిర్వహిస్తుండగా ఇస్లామిక్ ఉగ్రవాదుల కాల్పులలో తీవ్రంగా గాయపడ్డారు. రెండు మోకాళ్ళ క్రింది భాగం పూర్తిగా దెబ్బతినింది. మిలటరీ హాస్పిటల్ సర్జరీలతో పాపయ్యను నడవగలిగేటట్లు చేశారు. గత 12 సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ల చుట్టూ భూమి కేటాయించమని వాచ్ మెన్ ఉద్యోగం ఇవ్వమని పలుమార్లు ప్రాధేయపడిన అధికారుల నుండి స్పందన లేకపోవడం మాకు బాధ కలిగిస్తుండేది. ఆపరేషన్ సింధూర్ విజయంపై కూటమి ప్రభుత్వం గాంధీ బొమ్మ వద్ద సభ నిర్వహిస్తున్నప్పుడు జనంలో ఒక సామాన్యుడిలా నిలబడి సైనిక విజయంపై అవధులు లేని ఆనందంను పాపయ్యలో చూసాం. పేదవాడైన పాపయ్య మానసిక స్థితి భారతజాతి పట్ల భావోద్వేగాన్ని నేను ఆదర్శంగా తీసుకున్నానని రమేష్ తెలిపారు. విశ్రాంత సైనిక కుటుంబాలు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం అనేక మార్గదర్శకాలు రూపొందించినప్పటికీ అవి ఆచరణ సాధ్యం కావడం లేదు. కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ రెండున్నర ఎకరం భూమిని ఆయనకు కేటాయించడం పట్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో విశ్రాంత సైనికుల హక్కులు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, అల్లూరు నాగేంద్రసింగ్, బండారు సురేష్ నాయుడు, ఉమామహేశ్వరరావు, కల్లు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో చిన్నతనం నుండే సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడమే లక్ష్యంగా శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల కృషి చేస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అంకిరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు మనసులో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి ఆ బృందాలకు ఒక నాయకుడిని ఎంపిక చేసి కార్యక్రమాన్ని జరిపించారు. పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులు ఆ క్విజ్ ప్రశ్నలను తయారుచేసి విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. మా పాఠశాల విద్యార్థులు ఇప్పటి నుండి లోకజ్ఞానాన్ని పెంపొందించే విధంగా సమాధానాలు చెప్పడంలో పదిమందిలో మాట్లాడేందుకు భయం లేకుండా ఉండేలా అదేవిధంగా పాఠ్యాంశంపై అభిరుచి పెరిగేలా కృషి చేసేందుకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా ఇది ఒక అంశమని తెలిపారు క్విజ్ అనగానే విద్యార్థులలో ఒక ఉత్సాహం ఆనందం కలిగి ఆ పాఠ్యాంశాలను చక్కగా చదువుతారని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వారానికి ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిసారి క్విజ్ ప్రోగ్రాం కాకుండా వేరు వేరు మానసికమైన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రక రకములైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు విద్యార్థులు కేవలం పాఠ్యాంశములనే కాకుండా ఇతర అంశాలను కూడా తెలుసుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డి.శ్రీనివాసులు శ్రీనివాసులు షేక్ మహమ్మద్ జానీ భాష షేక్ షకీల ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఏ.జయరామిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# బ్రిడ్జిలను నిర్మించాలని 2వ రోజు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం ములుమూడి కలుజులపై బ్రిడ్జిలను నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2వ రోజు ధర్నా కార్యక్రమం కొనసాగించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర. రాజగోపాల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో ఈ కలుజుపైన 5 నియోజకవర్గాలకు సంబంధించిన ఎంపీలు, మంత్రులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారని ఇక్కడి ప్రజలు పడుతున్న అవస్థలు వీరికి కనబడడం లేదని అన్నారు. ఈ సమస్యను ఈ గ్రామాలలోకి ప్రజా ప్రతినిధులు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ అడగాలని వీరు తలచుకుంటే కలుజుకు నిధులు మంజూరు చేయ గలరని తెలిపారు. కాబట్టి వెంటనే నిధులు మంజూరు చేయించి పొట్టేపాలెం ములు మూడి కాలుజు లపై బ్రిడ్జిలు నిర్మించి 5 నియోజకవర్గాల ప్రజల సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, మండల నాయకులు జానా లక్ష్మీ ప్రసాద్, అట్ల అనిల్, ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, పాదర్తి మస్తానయ్య, బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు మండల కమిటీ సభ్యులు పోతంశెట్టి శ్రీనివాసులు, తంబి రమణయ్య నాయకులు శ్రీపతి దయాకర్, గడ్డం వెంకటేశ్వర్లు, అచ్చి అనంతయ్య, బి.వెంకట సుబ్బయ్య మరిమేసి కామాక్షయ్య పాదర్తి నారాయణ, విరువూరు వెంకటరమణయ్య, పి.మనోహర్, ఉప్పాల ఈశ్వరయ్య, ముత్యాల ఆదెయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం పోర్టులో మాక్ డ్రిల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టులో రెండు రోజులపాటు మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించగా రెండవ రోజు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆక్టోపస్ బృందాలు నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతంగా కావడం జరిగినట్లు అధికారులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం గురించి ఆక్టోపస్ డిఎస్పి కృష్ణ మాట్లాడారు. పరిశ్రమల భద్రత దృష్ట్యా కార్యక్రమాల నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, రెవిన్యూ, వైద్యం, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి వైసిపి కన్వీనర్‌గా..
# కొండా రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్‌గా కొండా రాజగోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఉదయగిరి వైఎస్ఆర్‌సిపి నియోజక వర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువ నాయకుడు మేకపాటి అభినయ్ రెడ్డి శనివారం సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కొండారాజ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి పదవి ఇవ్వడం పట్ల మేకపాటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో వైఎస్ఆర్‌సిపి బలపేతం కోసం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్తానన్నారు. వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తులో తలపెట్టే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరి సహకారం తో ముందుకు వెళతానని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి మరింత విస్తృత స్థాయిలో బలపడేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. ఈ మేరకు ఉదయగిరి మండలంలో వైఎస్ఆర్‌సిపి నాయకులను కలుపు కొని పార్టీ బలోపేతం చేస్తానన్నారు. అనంతరం పార్టీ ముఖ్యనేత లు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం డ్రాయింగ్, వక్తృత్వ నిర్వహించి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ కార్యక్రమం జరిగింది. శనివారం స్కూల్ ప్రాంగణం నందు అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం- మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, హెడ్మాస్టర్ చల్లా శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను అభినందించిన ఎంఈఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో విద్యార్థులు మురికి కాలువ దాటేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే మురికి కాలువలు మట్టి పేరుకుపోయిన విషయాన్ని ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్‌కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే విజయ్‌కుమార్ స్పందించి మురికి కాలవలోని పూడిక తీత తీయించారు. విద్యార్థులు ఇబ్బందులు గుర్తించిన మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్‌కుమారును ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందించారు.

# బీడీ కార్మికులకు ఉచిత షుగర్ పరీక్షలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 16వవార్డు పరిధిలో స్థానిక అపోలోక్లినికల్‌ల్యాబ్ నిర్వాహకులు షేక్ సంధాని 100మంది బీడీ కార్మికులకు షుగర్‌వ్యాధి నిర్ధారణ కర్తపరిక్షలను ఉచితంగా చేశారు. ఆత్మకూరులో బీడీ కార్మికులు, జర్నలిస్టులు, అసంఘటితరంగ కార్మికులకు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్న సంధాని 16వవార్డు పరిధిలో నిరుపేద బీడీ కార్మికులకు ఉచితంగా రక్తపరిక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవర్గాలకు తనవంతుగా సేవలందించాలన్న లక్ష్యంగా తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వమిస్తున్నానని, తరచూ బీడీకార్మికులున్న ప్రాంతంలో తాను అక్కడికే వెళ్ళి వారికి ఉచితంగా రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. రాయితీతోనే రక్తగ్రూపు నిర్ధారణ పరిక్షలు కూడా చేస్తున్నాని సంధాని పేర్కొన్నారు. బీడీ కార్మికులు, ఇతర కార్మికులు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు.



తాను తమ అపోలో క్లినికల్‌ల్యాబ్‌లో నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# దళిత గిరిజన భూముల జోలికొస్తే వస్తే ఆత్మహత్య శరణ్యం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు పోలీసులు, రెవిన్యూ అధికారులకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం. రెక్కల కష్టంతో అడవిలాంటి భూమిని చదును చేసుకుని 20 ఏళ్లు కష్టపడి నిమ్మచెట్లు నాటుకుని కరెంటు మోటారు లేకుంటే బిందెలతో నీరు పోసి, కన్న బిడ్డలతో సమానంగా ప్రేమతో పెంచుకున్న నిమ్మచెట్లు కాపుకు వచ్చి పంట చేతికి వచ్చి పది రూపాయలు డబ్బులు చేతికి వచ్చి తమ కష్టాలు తీరుతాయి అనుకున్న గిరిజనులకు అధికారులు అండగా ఆసరగా ఉండాల్సింది పోయి ఎవరో ఏదో చెప్పారని చట్టం అని పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో సరి హద్దుల్లో శత్రువులతో యుద్ధాలు చేసే విధంగా బెటాలియన్, స్పెషల్ పార్టీ, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున గిరిజనులు పెంచుకున్న నిమ్మ చెట్లును తొలగిం చేందుకు వచ్చారంటే అక్కడ యుద్ధం చేసేందుకు వచ్చిన విధంగా యుద్ధ వాతావరణం తలపిస్తుంది. కనీసం ప్రభుత్వాలు కొన్ని సంవత్సరాలు గడు స్తున్నా గిరిజనులకు సహాయంగా ఉండవలసింది పోయి వారు పెంచుకున్న నిమ్మ చెట్లను తొలగిస్తున్నారంటే పరిపాలన ఏవిధంగా ఉంది అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీలు ఏ విధంగా వ్యవహరిస్తినాయి. ప్రజాప్రతినిధులు ఓసారి గుర్తు చేసుకుంటే గిరిజనుల బతుకులు ఎప్పుడో బాగుపడేవని స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిమ్మ చెట్లు పీకేసేంత అవసరం ఏమి వచ్చింది?

సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవిన్యూ పరిధిలోని 793 సర్వే నెంబర్లో 114 ఎకరాల ప్రభుత్వ భూమిలో కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన గిరిజనులు గత 20 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ, నిమ్మ చెట్లు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాల మేరకు సదరు భూమిపై అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పల్లేటి వెంకటేశ్వర్ల నాయుడు, ఏ హర్ష చౌదరి, పీజిఆర్ఎస్‌లో పిటిషన్ పెట్టి అది ప్రభుత్వ భూమి అని అధికారులపై ఒత్తిడి తెచ్చి గ్రామంలోని గిరిజనులను పొలంలోకి ప్రవేశించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు,చేతికొచ్చిన పంట దక్కనివ్వకుండా నిమ్మ చెట్ల సాగు చెయ్యనీకుండా ఎమ్మార్వో,వీఆర్వో ల ద్వారా నోటీసులు ఇచ్చి కాపులో వున్న నిమ్మ చెట్లు తీసేయాలని పదేపదే మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ శనివారం ఉదయం పెద్ద మొత్తం లో పోలీసు బలగాలతో పొలాల వద్దకు వచ్చి చేతికొచ్చిన నిమ్మ పంటను జెసిబి తో చెట్లను తొలగించి వేస్తూ అడ్డు వస్తున్న గిరిజనులను బలవంతంగా నెట్టి వేస్తు ఒక భయానక వాతావరణం సృష్టిస్తున్నారని బలవంతంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న నిమ్మ చెట్లను తొలగిస్తున్నారని తెలుసుకున్న రైతులు గిరిజన నాయకులు పెద్ద ఎత్తున పొలాల వద్దకు చేరుకోవడంతో ఇటు గిరిజన రైతులకు అటు పోలీసు రెవెన్యూ బలగాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# పేదలపాలట ఆపద్బాంధవుడు చింతలపూడి పెంచలయ్య

- **86 కుటుంబాల చేనేతలు ఆనందం**
- **1,26,000 ఆర్థిక సహాయం**

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పది రూపాయలు దానం చేయాలంటేనే ఆలోచన చేసే ఈ రోజుల్లో ఏకంగా 86 చేనేత కుటుంబాలకు అక్షరాల 1,26,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆపద్బాంధవుడుగా పేరు తెచ్చుకున్నారు చింతలపూడి పెంచలయ్య జిల్లాలోని కోవూరు మండలం గుమ్మల దిబ్బ గ్రామంలో చేనేత క్లస్టర్ కుటుంబాలు ప్రభుత్వం మంజూరు చేసే నిధుల్లో 10శాతం నగదును ప్రభుత్వానికి జమ చేయవలసిన పరిస్థితుల్లో వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందుకు వచ్చి చింతలపూడి పెంచలయ్య 1,26,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు ఇలాంటి వ్యక్తుల్ని మనతోపాటు సమాజంలో ఉండే దాతలు కూడా ఆర్థిక సహాయం అందజేసి మరి కొంతమందిని ఆదుకుంటారని ఈ సందర్భంగా



వారు విజ్ఞప్తి చేశారు చింతలపూడి పెంచలయ్య ఈ ఆర్థిక సహాయానికి చేనేతల కుటుంబాలతోపాటు చేనేత జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు బుధవరపు బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాగోపాల్, మహిళా అధ్యక్షురాలు సోమ అనురాధ, ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, గుత్తికొండ శ్రీనివాసులు, వింజమూరు వెంకటేశ్వర్లు, దోనెప్పుడు కోటేశ్వరరావు, చింత గింజల సుబ్రమణ్యం చేనేత కుల బాంధవులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడికి సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కార్గిల్ విజయోత్సవ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అగ్రహారంవీధికి చెందిన మాజీ సైనికుడు షేక్ సుభానీని శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం జరిగి నేటికి 26 ఏళ్లు పూర్తయిందన్నారు. ఎందరో సైనికుల త్యాగాల ఫలితం కారణంగా కార్గిల్ యుద్ధం విజయవంతమైందన్నారు. అందులో అశు వులుబాసిన సైనికులకు దేశ పౌరులు ప్రతిఒక్కరు నివాళులర్పించి వారి సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో సాగర్ సేవా సమితి అధ్యక్షుడు ఎండీ మన్సూర్‌అలీ, బీజేపీ నాయకులు ఆవుల రోశయ్యయాదవ్, చల్లా సుబ్బరత్నం, దుగ్గయ్య, మస్తాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయస్థితిలోని మహిళకు ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భర్తచేతిలో కత్తిపోట్లకు గురై ప్రాణా పాయస్థితిలో హాస్పిటల్‌లో చిక్తిసపొందుతున్న షేక్ సుల్తానా అనే మహి ళలకు ఆత్మకూరుకు చెందిన యువకులు 50వేలరూపాయల ఆర్థిక సాయమందించి మానవత్వం చాటుకున్నారు. జిల్లాలోని దగదర్తి మండలం తడకలూరులో మున్వర్ అనే వ్యక్తి భార్యశీలాన్ని శంకించి ఆమెను కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. కొంతకాలంగా ఆయన భార్యపై అనుమానం పెంచుకొని వేధిస్తుండేవాడని, శనివారం ఆమె కళ్ళలో కారంచల్లి కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. ఆమె పరిస్థితి విషమ పరిస్థితిలో నెల్లూరులోని ఓ హాస్పిటల్‌లో చికిత్సపొందుతుంది. ఆమెకు సోదరుడు వరుసైన ఆత్మకూరుకు చెందిన ఓ యువకుడు తనసోదరి పరిస్థితిని పలువురికి వివరించాడు. ఒక్కరోజులోనే పలువురు తమవంతుగా ఆర్థికసాయమందించారు. ఆమొత్తం 50వేలరూపాయలు కాగా వారు హాస్పిటల్‌కు వెళ్ళి సుల్తానాకు అందజేశారు. వారుచూపిన మానవత్వాన్ని ఆత్మకూరుకు చెందిన పలువురు కొనియాడారు.

## మంత్రి సత్యకుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు

**వైద్య సేవల విస్తరణ కోసం 358 పోస్టులకు సంబంధించి ఆమోదం**

**తెలిపిన మంత్రి : బీజేపీ నేత డాక్టర్ మహేంద్ర యాదవ్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట ఆయుష్ విభాగంలో వైద్య సేవల విస్తరణ కోసం 358 పోస్టులకు సంబంధించి ఫైల్ రాష్ట ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శు క్రవారం ఆమోదం తెలిపారు. రాష్టంలో గాడితప్పిన ఆయుష్ వైద్యపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి మరి భారతీయ సంప్రదాయ వైద్య సేవలు అందుబాటులోకి తేవడం కోసం కృషి చేస్తున్నారు. ఈ నియామకాల కోసం మంత్రిని, ఆయుష్ డైరెక్టర్‌ని బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ మహేంద్ర యాదవ్ పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఎట్టకేలకు శుక్రవారం వీటికి ఆమోదం తెలపడంతో మంత్రికి రాష్ట ఆయుష్ వైద్యులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయుష్ శాఖ అభివృద్ధినికి మంత్రి చేస్తున్న కృషికి ధన్యవాదాలు అని అన్నారు.

# సంకల్పబలంతోనే జగన్ పాలన సాగింది : నేదురుమల్లి

**కలువాయి, మేజర్‌న్యూస్ :** గతంలో జగన్మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏడాది కాలంలోనే మేనిఫెస్టోను 90శాతం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత వైసీపీ అధినేతదే అని వైయస్ ఆర్సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శనివారం కలువాయి నందు 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ 'కార్యక్రమంలో తెలిపారు. సూపర్ సిక్స్ పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్న విషయాలపట్ల ఆయన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కలువాయి మండలంలో వైసీపీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. జెమిలి ఎలక్షన్ 2027వ సంవత్సరంలో జరగనున్నట్లు నేదురుమల్లి తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం నాయకులు తిరగలేక సమస్యలు ప్రజలు ఎదురు తిరిగి



మాట్లాడటంతో ఇంటింటికి తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. 1992లో మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డిపై కూడా విమర్శలు చేశారని రాజీనామా చేసి తను తప్పు చేయలేదని కోర్టులో కేసు వేసి రెండు సంవత్సరాల తర్వాత ఏ తప్పు జరగలేదని తీర్పు వచ్చాక ప్రజలకు తను ఏమిటో నమ్మకం ఏర్పరచుకున్న ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి అని తెలిపారు. వైయస్ఆర్సీపీ కార్యకర్త జోలికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. కార్యకర్తకు ఎటువంటి సమస్య వచ్చినా కోర్టులో కేసు వేసి అయిన వారికి అండగా నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు. సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తను గురించిన ప్రస్తావించిన విషయాన్ని కలువాయి మండలం వైసీపీ కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు బ్యాంకుల వద్ద మహిళలతో కళకళలాడుతూ కనపడేదని ఇప్పుడు బ్యాంకుల వద్దకు మహిళలు వెళ్తే బ్యాంకుల అకౌంట్ డబ్బులు కట్ అయిపోయినాయని తెలుపుతున్నారన్నారు. ఎన్నికల్లో 40శాతం ఓట్ బ్యాంకుతో వైసీపీ ప్రజల్లో జనాదరణ పొంది ఉందని, తెలుగుదేశం ప్రభుత్వం పిఫోర్ అనే సర్వే ఎందుకు పెట్టిందో అర్థం కావడం లేదని తెలిపారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ కూడా పడే పరిస్థితి లేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అమలు తీరు పూర్తిగా జరగదు అని వారికి అర్థమవుతుందని అన్నారు. త్వరలో గ్రామ గ్రామాన ప్రజలతో ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కలువాయి మండల కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి, కలవాయి మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పెంచల నరసారెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ రఫీ, కలువాయి సర్పంచి డి.పెంచలమ్మ, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కిష్టయ్య, కార్తీక్, జయ, వైయస్సార్సీపి సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ప్రజల ముఖాల్లో ఆనందం

## సుపరిపాలనలో తొలిఅడుగులో చింతలపాళెంలో పర్యటించిన టీడీపీ నేతలు





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఉత్సాహ భరితంగా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చుతూ, ప్రజల్లో విశ్వాసం నింపే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీ పరిధిలోని చింతలపాళెంలో టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శృతి కలిసి పర్యటించారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు.ప్రజల నుంచి ఘనమైన స్వాగతం లభించగా, వారికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామస్తులతో ఆత్మీయంగా మమేకమై వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరించడాన్ని వాగ్దానం చేశారు.ఏ కష్టమొచ్చినా నన్ను నేరుగా సంప్రదించండి, తక్షణమే పరిష్కారం చూపిస్తాం అంటూ ప్రజలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసం పెంచుతూ, గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేస్తోందని ప్రజానీకం అభిప్రాయపడుతోంది.

# నల్లపరెడ్డిని కలిసిన వైసీపీ నేతలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కొండాయపాలెం గేట్ సెంటర్‌లో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు పార్లమెంట్ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విచ్చేసి మాజీ మంత్రి కోవూరు నియోజకవర్గ ఇన్ చార్జ్ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని శనివారం కలిశారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి తన ఇంటిపై టిడిపి గుండాలు చేసిన విధ్వంసం గురించి కారుమూరి నాగేశ్వరరావుకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి దాడి పరిస్థితులు చూసి కారుమూరి నాగేశ్వరరావు నివ్వేర పోయారు. ఈ తరహా దాడులు ఫ్యాక్షన్ తరహా జిల్లాలో జరిగాయంటే నమ్మశక్యం అవుతుందేమో కాని నెల్లూరు జిల్లాలో ఇళ్లపై ఇలాంటి దాడి జరగడం దుర్మార్గమని కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో ఇలాంటి దాడులు ప్రోత్సహించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు మంచి పద్ధతి కాదన్న విషయాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు గుర్తించుకోవాలన్నారు.





# సోమశిల ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమశిలలోని మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్ సూచనలతో గ్రామ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి ముమ్మరంగా పారిశుద్ధ పనులు జరుగుతున్నాయి. గ్రామంలోని మురికి కాలువల్లో పూడిక తీతను తొలగించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారు. పారిశుద్ధ్య పనులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని శనివారం కార్గిల్ దివస్, ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సందర్భంగా శ్రీ లిటిల్ ఏంజెర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీకు ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పొడవు భారీ జాతీయ జెండాతో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పురవీధులలో కార్గిల్, ఆపరేషన్ సింధూర్‌లో సైనికులు చేసిన విన్యాసాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు మండల ప్రజలను ఆకట్టుకున్నది. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేతులతో పట్టుకొనిఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పురవీధుల్లో తిరిగారు. ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో, ఆపరేషన్ సింధూర్‌లో మన సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారని అన్నారు. లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో ప్రదర్శన చేయించడం గొప్పతనమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ పత్తిపాటి మల్లికార్జున్ నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని కలిసిన 5వ డివిజన్ వైసీపీ నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం 5వ డివిజన్ వైసిపి ఇన్‌చార్జ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ నేతలు, కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# మహిళల అభ్యుదయం, అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు సంకల్పం





## మెప్మామార్కెట్‌ను ప్రారంభించిన టీడీపీ నేతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభ్యుదయం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన ఆశయం, సంకల్ప మని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు ఆవరణలో శనివారం మెప్మా సిఎంఎం శ్రీహర్షిత పర్యవేక్షణలో సివో జి.మాధవి ఆధ్వర్యంలో మెప్మామార్కెట్‌ను చంద్రారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మెప్మా పరిధిలోని రీసోర్స్‌పర్సన్స్, స్వయంసహాయక సంఘాల మహిళలు స్వయంగా రూపొందించిన అనేక వస్తువులు, కొనుగోలు చేసిన కొన్ని గృహోపకరణాలు తదితరాలతో మార్కెట్ నిర్వహించారు. స్వయంగా రూపొందించిన పచ్చళ్ళు, తినుబండారాలు, గృహోపకరణాలు, కొనుగోలు చేసిన దుస్తులు, పర్సులు, బ్యాగులు, తదితరాలను ప్రదర్శనగా ఏర్పాటుచేసి మార్కెటింగ్ జరిపారు. వాటన్నింటిని పరిశీలించిన నాయకులు పలు వస్తువులను గురించి అడిగి తెలుసుకోవడంతోపాటు కొన్నింటిని వారు కూడా కొనుగోలు చేశారు. ప్రజలు కూడా వాటిని కొనుగోలు చేశారు. ఈసందర్భంగా తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ అటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇటు దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మహిళలకు ఉద్యోగావకాశాలతోపాటు స్వయం ఉపాధి లబించాలని ఆకాంక్షిస్తుంటారన్నారు. ప్రభుత్వ పరంగా మహిళలకు ఉచితగ్యాస్‌సిలిండర్లు, బ్యాంక్‌లింకేజ్ రుణాలు సమకూరుస్తున్నారని, ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం కూడా కల్పించనున్నారన్నారు. మహిళలు కొందరు ఉద్యోగావకాశాలు పొందాలని, మరికొందరు స్వయం ఉపాధి పొందాలన్నా ఆకాంక్షతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దాంతోపాటు స్వయంసహాయకసంఘాల మహిళలు రుణాలు పొంది తద్వారా ఇళ్ళలోనే పలురకాల వస్తువులను తయారుచేసి వ్యాపారం సాగిస్తుంటారని, ప్రజలందరి అందుబాటులో ఉండేలా ప్రతినెలా రెండుదపాలు బహిరంగంగా మార్కెట్ ప్రదర్శన ఏర్పాటు చేస్తుంటారని చంద్రారెడ్డి పేర్కొంటూ ప్రజలు ఈ వస్తువులను కొనుగోలు చేసి మహిళలకు ప్రోత్సహించి వారి స్వయం ఉపాధికి దోహదపడాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాసంక్షేమానికి అనేక పథకాలు, కార్యక్రమాలు, శజక్షణలు అమలు చేస్తుందన్నారు. మహిళలకు విరివిగా రుణసౌకర్యాలు కూడా కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా మహిళల అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు. మెప్మా సివో మాదవి మాట్లాడుతూ స్వయంసహాయకసంఘాల మహిళలు స్వయం ఉపాధి ఏర్పరుచుకునేందుకు విరివిగా రుణసౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకుడు అంబటి నాగేశ్వరరావు, మెప్మా ఆర్‌పిలు, స్వయంసహాయకసంఘాల మహిళలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విభాగం ఈఈగా అనిల్ కుమార్‌కు ఉద్యోగోన్నతి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పీవీ అనిల్‌కుమార్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ, మరో డీఈఈ డి.వేణు గోపాల్‌ను ఈఈగాగుంటూరు నగరపాలక సంస్థకు బదిలీ చేస్తూ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విభాగం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో కమిషనర్ వై.ఓ నందన్ వారిద్దరిని శనివారం ఘనంగా సత్కరించి అభినందించారు. నూతన బాధ్యతలను మరింత ఆదర్శంగా నిర్వహించాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, డిఈలు, ఏఈ లు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

## పలు శాఖల అధికారులు డుమ్మా




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ మండల సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షులు గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. అయితే సమావేశానికి హాజరు కావాల్సిన పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజా ప్రతినిధులు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తనమునకులయ్యారు. సమావేశానికి ప్రధానమైన శాఖలకు సంబంధించిన వ్యవసాయం, వైద్యం, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఈ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కాకపోగా వారి సిబ్బందిని పంపించి నివేదికలు చదివి వినిపించారు. దీంతో సమావేశం కాస్త వెలవెల పోయింది. ఆ తరువాత ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ వచ్చినటువంటి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. వైద్య శాఖకు సంబంధించి కృష్ణాపురం పీహెచ్సీలో వైద్యులు సరిగా ఉండటం లేదని ప్రజాప్రతినిధులు నిలదీశారు. అనంతరం అజెండా ప్రకారం సమావేశాన్ని నిర్వహించి ముగించారు. ఈ సమావేశానికి ప్రధానంగా సర్పంచులు కూడా గైర్హాజరు కావడంతో మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, తదితర మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# మహా కుంభాభిషేకంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం పెద్ద కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామి స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ సీతారామ లక్షణ సమేత హనుమాన్ పట్టాభిశ్రీ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట శిఖర కలశ మహా కుంభాభిషేకంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా గ్రామ పెద్దలు నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం నవగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మూలవిరాట్ గ్రామోత్సవంలో ఎమ్మెల్యే పాలుపంచుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, గ్రామ పెద్దలు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

# కాకాణిని కలిసిన వైసీపీ నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు చెముడుగుంటలోని సెంట్రల్ జైల్లో వైయస్ఆర్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కావలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తో శనివారం మూలాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి తో వారు పలు విషయాలు చర్చించారు.